ఆంధ్రపత్రిక

31737

The Andhra Patrika, Madras. } Regd No. M. 1118 Vol. 36 No. 6 WEDNESDAY 6th APRIL 1949 వెల ఒకఅణా { Founder: K. Nageswara Ra[o]

"ఉత్తర అట్లాంటిక్ రక్షణ ఒప్పందంతో మనదేశానికి ఏ సంబంధంలేదు"

అట్లాంటిక్ ఒడంబడికపై ద్వాదశ రాజ్యాల సంతకాలు

వాషింగ్‌టన్‌లో చరిత్రాత్మక సన్నివేశం

శాంతిప్రియ ఎలు భయపడ నవసరంలేదని అమెరికా అధ్యక్షకార్యదర్శుల హామీ

వాషింగ్‌టన్, ఏప్రిల్ 4: అమెరికా విదేశాంగశాఖ మందిరంలో నేడు జరిగిన చరిత్రాత్మకమైన సమావేశంలో 12 రాజ్యముల విదేశాంగ మంత్రులు అట్లాంటిక్ ఒడంబడికపై సర్వ లాంఛన పురస్సరంగా సంతకాలు పెట్టిరి; 9 మాసముల దీర్ఘ రాయబారముల ఫలితంగా కుదిరిన ఈ ఒడంబడికపై అక్షరక్రమానుసారముగా ఆయా దేశముల విదేశాంగమంత్రులు ఒకరితరువాత ఒకరు వచ్చి చేవ్రాళ్ళు పెట్టిరి. ఈ కర్మకాండఅంతా ప్రపంచమునకు టెలివిజన్ ద్వారా ప్రదర్శింపబడి, రేడియోద్వారా వినిపింపబడెను.

"తమలో ఒకరిపై దాడి జరిగితే మిగతా వారిమీదకూడా జరిగినట్లేనని ఈ ఒడంబడికలో 12 రాజ్యములు ఒప్పందపడినవి. తమ భూభాగమునకు గాని తమ రాజకీయ స్వాతంత్ర్యమునకు గాని ముప్పు వాటిల్లినా, ప్రపంచంలోని ఏ ప్రాంతంలోనైనా భద్రతకు భంగం కల్గినా, తమలో తాము సంప్రతింపులు జరుపుకొనవలెననీ, అట్టి [illegible] తమలో తమకుప [illegible] చేసుకుంటూ [illegible] స్వతంత్ర సంస్థలను పోషించుకొనవలెననీ, ఈ ఒడంబడికలో నిర్ణయించడమైనది. ఒడంబడికముందు 10 ఏళ్ళపాటు అమలులో ఉంటుంది. అవసరమైతే దానిని ఇంకో 10 ఏళ్ళపాటు పొడిగించుకోవచ్చును. అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఆచిసన్ తన సహమంత్రులను 11 మదిని ప్రేక్షకులతో కిటకిటలాడుతున్న సభామందిరములోకి తోడ్కొనిపోయి సమావేశ కార్యక్రమాన్ని ఈమాటలతో ఉపక్రమించెను:—

"దురాక్రమణ మార్గములో అడుగిడే సాహసించువారికి ఈ ఒడంబడిక ఒక తీవ్రమైన హెచ్చరిక. అపచారములు అనివార్యములే అయినచో ఆ దుష్కార్యము చేసినవారికి శాస్తికూడా అనివార్యముగా జరుగుతుంది."

శక్తివంతమైన అమెరికను రేడియోలు 60 భాషలలో ఈ సన్నాహాన్ని పర్యవేక్షిస్తూ ప్రసారాలు చేసినవి. రష్యా, తూర్పు యూరపు రాజ్యాల నుద్దేశించి ప్రత్యేక ప్రసారాలు కూడా జరిగినవి.

దీనిపై బ్రిటిషు విదేశాంగ కార్యదర్శి బెవిను ఈ విధంగా చెప్పాడు.

"ఈ ఒడంబడికకు దాదాపు బ్రిటిషు ప్రజలందరూ ఆమోదించారు. ఇక్కడ కూడిన దేశాలు ప్రపంచాన్ని పునరుద్ధరించి, శాంతి సౌభాగ్యాలు చేకూర్చుటానికి చేసిన ప్రయత్నాలకు అడుగడుగునా విఘ్నాలు కల్పించబడినవి. అందుచేత మేమందరమూ కలిసి మాకున్న వనరులతో నిర్మాణం సాగించవలసి వచ్చింది. ఒకే దృక్పథమూ, శాంతికాముకత్వమూ గల ఈ అట్లాంటిక్ కుటుంబంలో ఈ పరికరాలు లభ్యమైనవి. మాకు యుద్ధోద్దేశము లేదు గాని, అతిక్రమణ జరిగితే [illegible]. ఈ ఒడంబడిక [illegible] ఉంగా [illegible] ఉన్న ప్రజాస్వామ్యం ఒక సహకారం [illegible]. కాని దానిని ఇంతటితో తీరదేమ. యుద్ధానంతర ఐక్యరాజ్య నిర్మాణానికి ఈ రాజ్యాలు సర్వవిధ ప్రయత్నాలూ సాగిస్తవి."

ఇటాలియను విదేశాంగమంత్రి కౌంట్ స్ఫోర్జా ఇలా చెప్పాను:

"ఈ ఒడంబడిక, మన ఐకమత్యం ద్వారా, అతిక్రమణను నివారించడానికి ఉపకరించే యంత్రంగా ఉం[illegible]

[illegible]

ప్రధాని అట్లీకి ప్రత్యర్థిగా బెన్‌బ్రాడ్లీ

లండన్, ఏప్రిల్ 4: బ్రిటన్‌లో వచ్చే ఏడాది జరుగనున్న పెద్ద ఎన్నికలలో, ప్రధాని అట్లీకి ప్రత్యర్థిగా కమ్యూనిస్టు అభ్యర్థి బెన్ బ్రాడ్లీ నిలువబడునని తెలియుచున్నది.

మీరట్ కుట్రకేసు ఖైదీలలో ఒకడుగాను, భారత స్వాతంత్ర్యవాదిగా ఇంగ్లండులో నిర్బంధితులైనవారిలో ఒకడుగను బ్రాడ్లీ ప్రఖ్యాతిగాంచెను.

ప్రధానమంత్రి విస్పష్ట ప్రకటన

సమితి ప్రణాళికకు లోబడిన ప్రాంతీయ ఒడంబడికేనని నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: "అట్లాంటిక్ ఒప్పందముతో ఇండియాకు ఏ విధంగాను సంబంధములేదు. అని హెచ్. వి. కామత్‌గారడిగిన ప్రశ్నకు ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ నేడు పార్లమెంటులో సమాధాన మిచ్చిరి.

"ఈ మధ్య ప్రకటితమైన అట్లాంటిక్ ఒప్పందమును భారత ప్రభుత్వము గమనించినది. మెడిటరేనియన్‌కు సంబంధించిన ఒప్పందము ఒకటి ఉన్నదనికాని, లేక రానున్నదని కాని తెలియదు." అని ప్రధాని తెలిపెను.

"సమితి ప్రణాళికకు లోబడి చేసికొనిన ప్రాంతీయ ఒడంబడికగా అట్లాంటిక్ ఒడంబడికను భారత ప్రభుత్వము పరిగణించుచున్నది. అట్లాంటిక్ ప్రాంతమునకు భారతదేశమునకు ఎంతో దూరమున్నది. అందువల్ల ఆ ఒప్పందముతో మనకేమీ ప్రమేయము లేదు." అని పండితుడు వివరించెను.

"బ్రిటను గోళకంగా ఉత్తర అట్లాంటిక్ ప్రజలను, భారతదేశాన్ని, [illegible] సంబంధమున్నదని బ్రిటిషు విదేశాంగమంత్రి బెవిన్ [illegible] లో చెప్పటం ప్రధాని గమనించెనా! గమనించినట్లైతే కామన్వెల్తులోగల సంబంధముల్ల, పరోక్షముగానైనా భారతదేశమునకు ఆ ఒప్పందముతో సంబంధముండునందున దానికి ఆస్కారమున్నదా" అన్న కామత్ గారి ప్రశ్నకు పండిత నెహ్రూ ఇట్లా జవాబు చెప్పెను. "మీరు చెప్పిన బెవిన్‌గారి ఉపన్యాసము నేను చూడలేదు. జెనివాలో పురస్కరించుకొని మనకు అట్లాంటిక్ ఒప్పందములో పరోక్షసంబంధం ఉంటుందని భయపడనవసరం లేదు.

రంగా: అధినివేశములమధ్య [illegible] జరుగు సంప్రతింపులబట్టి, ఈ ఒప్పందమును గురించి, బ్రిటిషు ప్రభుత్వం భారత ప్రభుత్వమును సంప్రతించుటగాని నా అభిప్రాయమును తెలిసికొనుటగాని జరిగినదా.

నెహ్రూ: నా కళ్ళకే తెలిసినంతవరకు కాని, ఆ ఒప్పందములో చేరటంఅనే దానిపై సంప్రతింపులను [illegible] జరుగలేదు.

పసిఫిక్ ప్రాంతములో కూడ రక్షణ ఒడంబడిక జరిగినచో బాగుంటుందని [illegible] క్రిస్టోఫర్ [illegible] చేసిన ప్రకటనను మీరు [illegible] అని హెచ్. వి. కామత్

3 వ పేజీ చూడుడు

తూర్పుపంజాబ్ ప్రధానిపై విశ్వాసరాహిత్యం

ఎసెంబ్లీలోని కాంగ్రెస్‌పార్టీలో గ్రూపులు, విభేదాలు

సిమ్లా, ఏప్రిల్ 4: తూర్పుపంజాబు ఎసెంబ్లీలోని కాంగ్రెసుపార్టీ నాయకుడు, ప్రధానియగు డా॥ గోపీచందు భార్గవగారిపై విశ్వాసరాహిత్య తీర్మానము ప్రతిపాదింప గోరుచున్నామని, ఈ తీర్మానము నెగ్గినచో క్రొత్తనాయకుని ఎన్నిక జరిపింపవలెనని, పార్టీ కార్యదర్శి [illegible] ఒకరికిక్లాందవపుభ్యులువిన్నపమును పంపెరి.

ఈ పంపబడిన విన్నపముపై 37 మంది సభ్యులు సంతకమునర్చిరని పార్టీలోని ఒక గ్రూపు నాయకుడు లాలా భీమసేన్ సచార్ తెలుపుచున్నాడు. [illegible] సంతకం పెట్టిరని మరోకరు తెలుపుచున్నారు. తను కించపరచు ఇట్టి ప్రతిపాదన ఏదీ అందలేదని ప్రధాని భార్గవా, పార్టీ కార్యదర్శులలో ఒకడగు లాలా [illegible] యు. ప్రె. వితేఖరికి తెలిపిరి.

జయప్రకాశ్ నారాయణ

పాట్నా, ఏప్రిల్ 4: ప్రమాదవశాత్తు గాయపడిన జయప్రకాశ్ నారాయణ క్రమముగా కోలుకొనుచున్నాడు. గత సాయంత్రమును బీహారు గవర్నరు ఎం. ఎస్. అనే జయప్రకాశును పరామర్శించి వచ్చెను.

బల్గేరియా ఉపప్రధాని అరెస్టు

రష్యా పట్ల గౌరవంతో మెలగలేదని ఆరోపణ

సోఫియా, ఏప్రిలు 4: బల్గేరియా ఉపప్రధానీ, బల్గేరియా ఆర్థికసంఘాధ్యక్షుడు అయిన ట్రైచో కోస్టోవును ఆయన ఉద్యోగాలనుండి విముక్తుణ్ణి చేసి ఎరెస్టులో ఉంచినట్లు బల్గేరియా అధికార వార్తాశాఖ నేటి రాత్రి ప్రకటించింది.

మార్చి 26, 27 తేదీలలో బల్గేరియా కమ్యూనిస్టు కేంద్రకమిటీవారు సమావేశమై ఆయన ఎరెస్టు నిర్ణయించారట. ఆ కమిటీ వారు కోస్టోవుచేసిన రాజకీయ పొరపాట్లనూ, పార్టీ పట్ల ఆయన చేసిన పాత పొరపాట్లనూ గురించి చర్చించారట. ఆయనకు పొలిట్‌బ్యూరోలో గల సభ్యత్వం కూడా రద్దు చేయడానికి కమిటీ నిర్ణయించింది.

కోస్టోవుపై చేయబడిన ఆరోపణలు:

"సోవియట్ యూనియనుపట్ల, ప్రత్యేకించి సోవియట్-బల్గేరియన్ వ్యాపార సంప్రతింపుల సమయంలో, కోస్టోవ రష్యాపట్ల సత్ ప్రవర్తన [illegible]

[illegible]

స్టాలిన్‌ను చూడలేదు

బొంబాయి, ఏప్రిల్ 4: తాను రష్యాలో ఉన్న కాలంలో ఒక్కసారి అయినా స్టాలిన్‌ను కలుసుకోలేక పోయినానని శ్రీమతి విజయలక్ష్మీపండిట్ వెల్లడించింది.

ఆగ్నేయాసియా రాజ్యాల్లోని అమెరికా ప్రతినిధుల సమావేశం

ఢిల్లీసభలక్ష్యాలనువివరిస్తూహెండర్సన్‌ప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ద. ఆసియా దేశాలలోని వివిధ దేశముల అమెరికన్ రాయబారులు ప్రతినిధులు, తమ కందరికి సంబంధించిన సమస్యలను [illegible]

[illegible]

ఉరిశిక్ష విధింపబడిన కమ్యూనిస్టు ఖైదీ శ్రీమన్నారాయణ పరారీ

కామ్రాడ్స్ హొటల్ సమీపంలో జరిగిన హత్యకేసులో మొదటి ముద్దాయి

ఏలూరు, ఏప్రిల్ 5: 1948 జులై 17న విజయవాడలోని కామ్రేడ్స్ హోటలు సమీపంలో జరిగిన హత్యకేసులో విచారింపబడి మార్చి 28న ప్రధమ ముద్దాయిగా కృష్ణాజిల్లా జడ్జీచే ఉరిశిక్ష విధింపబడిన వి. శ్రీమన్నారాయణ అను ప్రముఖ కమ్యూనిస్టు, రాజమండ్రి సబ్‌జైలుకు కొనిపోబడుచుండగా గతరాత్రి పోలీసు కాపలానుండి తప్పించుకొనిపారిపోయెను. శ్రీమన్నారాయణతోపాటు రాజమండ్రి జైలుకు కొనిపోబడుచున్న వేరొక ఖైదీ ఉంది అచ్చిరాజు అనునతడు శ్రీమన్నారాయణ పరారీని గురించి యీ క్రింది వివరాలు చెప్పెను.

ఉంది అచ్చిరాజునకు కృష్ణాజిల్లా పెదపోలుగ్రామం కొట్లాట సందర్భంలో రెండునెలల కఠినశిక్ష విధింపబడెను. శ్రీమన్నారాయణ, ఉంది అచ్చిరాజు వీరిరువురిని ఇద్దరు రిజర్వు పోలీసుల కాపలాలో ఏప్రిల్ 3 సాయంకాలం మచిలీపట్నం సబ్‌జైలునుండి రాజమండ్రి సబ్‌జైలుకు పంపబడిరి. ఆరోజు సాయంకాలం, ఖైదీలు, రిజర్వుపోలీసులు విజయవాడలో ఆగిరి. ఖైదీలు, [illegible] జైలులో లాకప్పులో నుంచబడిరి. నిన్న ఉదయం రిజర్వుపోలీసులు, ఖైదీలను తీసుకొని విజయవాడలో రైలెక్కి రాజమండ్రి బయలుదేరిరి. రైలు ఏలూరు పవర్‌పేట స్టేషన్ చేరగానే, రైలుదిగి పట్టణంలో భోజనంచేసి తర్వాత రాజమండ్రి వెళ్ల వచ్చునని, శ్రీ మన్నారాయణ కాపలదార్లను సమ్మతిచేసెనట. ఆ విధంగానే ఖైదీలు, కాపలాదార్లు రైలుదిగి, పట్టణంలోని ఒక హోటలుకు, వెళ్ళి అక్కడ ఒక గది తీసుకొని, భోజనము చేసిరి. సాయంకాలమునకు శ్రీ రామన్నారాయణ మనుషులు కొందరు కలిసినారట అప్పుడు శ్రీ రామన్నారణ సూచించిన ప్రకారం కాపలాదార్లు ఖైదీలతోనూ, ఆయితరవ్యక్తులు ముగ్గురితో కలసి రైలుమీదకాకుండా, ఒక టాక్సీలో రాజమండ్రిపోవుటకు అంగీకరించినారట. ఏలూరునుండి టాక్సీ రాత్రి 7 గం॥ లకు బయలుదేరెను. టాక్సీ దాదాపు 15 మైళ్ళ ప్రయాణం వెళ్లగానే డ్రైవరు కారు చెడిపోయిందని చెప్పెను. వెంటనే అందరూ కారునుండి బయటకు దిగిరి. శ్రీమన్నారాయణ తదితరులు కాపలాగున్న రిజర్వు పోలీసులపై అకస్మాత్తుగాపడి వారివద్దనుండి తుపాకులను లాగుకొనిరి. దీనితో పోలీసులు భయపడి పారిపోయిరి. తర్వాత శ్రీమన్నారాయణ తదితరులు తుపాకులను తీసికొని అచ్చిరాజును అక్కడే వదలి టాక్సీలో పారిపోయిరి. అచ్చిరాజు ఏలూరునకు నడచివచ్చి నేటి ఉదయం తనంతటతానే పోలీసులకు స్వాధీనమై వివరాలు చెప్పెను. పోలీసు సూపర్నెంటు ఎం. కృష్ణమూర్తి, పోలీసు ఇన్స్‌పెక్టరు టి. టి. పాణి దర్యాప్తు చేయుచున్నారు.

కాంగ్రెస్ కార్యవర్గము

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: కాంగ్రెసు కార్యవర్గము నేడుదయము 8-30 గం॥ కు పట్టాభి సీతారామయ్యగారి అధ్యక్షత క్రింద సమావేశమైనది.

సమావేశము 10-30 గం॥ కు ముగిసెను. తిరిగి సాయంకాలము 4-30 కు సమావేశమగును.

నేడు కొత్తప్రధానితోసహా పదిమంది మంత్రులే ప్రమాణ స్వీకారం చేస్తారు

ఢిల్లీలో సంప్రతింపులు ముగించుకొని మద్రాసుకు శ్రీ కుమారస్వామిరాజా ప్రయాణం

చెన్నపట్నం, ఏప్రిల్ 5: అనుకున్న విధంగా ఢిల్లీ సంప్రతింపులు పూర్తిగా ఫలించనందున రేపు ఉదయం 10-30 కు ప్రధానితోసహా పదిమంది మంత్రులు మాత్రమే ప్రమాణం చేసి అధికారం స్వీకరించనున్నారని తెలుస్తున్నది. ప్రధాని కుమారస్వామి రాజా, భక్తవత్సలం, డాక్టర్ రాజన్, ఎ. వరదేశ్వరన్ తమిళ ప్రతినిధులు. బెజవాడ గోపాలరెడ్డి, కళ్లూరి చంద్రమౌళి, హెచ్. సీతారామరెడ్డి. సేలం సంజీవరెడ్డి, ఆంధ్ర ప్రతినిధులు కన్నడ ప్రతినిధి ఎ. బి. షెట్టి, కేరళ ప్రతినిధి మాధవమీనన్, ఈ మంత్రి వర్గంలో ప్రధానిగాక ఇద్దరు కొత్తమంత్రులున్నారు. పాతమంత్రులలో అవినాశిలింగం చెట్టి, సుబ్బరాయన్, వేముల కూర్మయ్యగార్ల సంగతి ఏమీ తెలియదు.

ప్రధాని కుమారస్వామి రాజాగారు రేపు ప్రమాణంచేసి అధికారం స్వీకరించి కరిపాటి 7 వ తేదీ ఉదయం ఢిల్లీ వెళ్లి అక్కడ జరుగు రాష్ట్ర ప్రధానుల సమావేశంలో పాల్గొంటారు.

మద్రాసుకు పయనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: మంత్రివర్గనిర్మాణ కాంగ్రెసు అధిష్ఠానవర్గంతో సంప్రతింపులు జరుపవచ్చిన శ్రీ కుమారస్వామి రాజాగారు శ్రీ భక్తవత్సలంగారు నేడు విమానంలో బయలుదేరి వెళ్లిరి.

మద్రాసు ప్రభుత్వ కొత్త పన్నులు

ఆర్థికమంత్రి 18 వ తేదీ అసెంబ్లీలో ప్రకటన చేస్తారు

మదరాసు, ఏప్రిల్ 5: మదరాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు మద్రాసు అసెంబ్లీ సమావేశమునందు 18 వ తేదీన క్రొత్త పన్నులగూర్చి ఒక ప్రకటన చేసెదరు. ప్రభుత్వము విధించిన పన్నులు అనంతరం వారు చేసిన మార్పులు వివరించెదరు.

పత్రికా ప్రకటనలపై పన్ను 10% ఉండునని తెలియుచున్నది.

ప్రాణానికి ప్రాణం అడ్డు

[illegible]

"భారతదేశ ఆర్థిక భవిష్యత్తు అంత నిరాశాజనకంగా లేదు"

ఆర్థికమంత్రి డా. మత్తయ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: భారతదేశ భవిష్యదార్థిక స్థితి, పారిశ్రామికులు, వ్యాపారస్థులు వర్ణించినంత నిరుత్సాహముగను, అధ్వాన్నముగ నుండబోదని ఆర్థికమంత్రి జాన్ మత్తయిగారు నేడు పంజాబు వాణిజ్య సంఘమునందు ఉపన్యసించుచు తెలిపిరి.

"గత [illegible] ఇంతవరకే అనుభవించామని నా అభిప్రాయం. వచ్చే కొద్ది మాసములందు పరిస్థితులు మెరుగు [illegible] పట్టక పోయినా గత కొద్ది సంవత్సరాలుగా మనము అనుభవించిన అస్థిర [illegible] స్థితిని [illegible] అసంభవము. [illegible] ఇతర దేశంలో ఎక్కువ [illegible] మన దేశంలో [illegible] భారత వ్యాపారస్థుల [illegible] వస్తువులకే ఎక్కువ విశ్వాసము [illegible] జరిగిన రెండేండ్ల కాలం దేశంలో రాజకీయ ఆర్థికస్థిరత్వము చాలావరకు ఏర్పడినది. అందువల్ల ఇక ముందు పారిశ్రామికాభివృద్ధి క్రమబద్ధముగా జరుగునని చెప్పవచ్చును. ప్రభుత్వము తామున్న పరిస్థితిని తెలిసికొని, ఆర్థికరంగంలో తాము అవలంబించవలసిన విధానము సాధ్యమైనంతవరకు తెలియజేసిరి. [illegible] ఆర్థిక స్వరూపము ఎలా ఉండబోయినా వ్యక్తి వ్యాపారమునకు విశేష [illegible] ఉంటుందని ప్రభుత్వము విస్పష్టముగా తెలియజేసినది. [illegible] పారిశ్రామికులకు విశ్వాసం కలుగకపోతే ఇక [illegible] నాడు చేయ [illegible]. పారిశ్రామికులు [illegible] ప్రభుత్వ అభిప్రాయమునకు నిరుత్సాహముగా వారికి కొన్ని సదుపాయములు కలుగజేసిరి. [illegible]

[3 పేజీ చూడుము]

గంటల పంచాంగం

విరోధి సం॥ చైత్ర శు॥ సప్తమి
1949 సం॥ ఏప్రిల్ 6 బుధవారం
సప్తమి ఉ 1-48 (అర్ధ) ప 12 31 వర్జ్యం 12-19 ల 2 4 వ.
అష్టమి ఏప్రిల్ 7 గురువారం
అష్టమి ఉ 5 19 నవమి తె 4-28 పున 12-19 వర్జ్యం రా 8-0 ల 9-82 వ.

ఆంధ్రపత్రిక
విరోధి సం॥ చైత్ర శు॥ సప్తమి
బుధవారం

ద్రవ్య మార్కెట్‌లో ప్రతిష్టంభన

ఆర్థికముగ భారతదేశ భవిష్యత్తు, పారిశ్రామికులు, వ్యాపారస్థులు అభివర్ణించినంత అగమ్యగోచరముగ, అంధకారబంధురముగ లేదని ఆర్థికమంత్రి డాక్టర్ మత్తాయ్ మొన్న తూర్పుపంజాబు వాణిజ్యమండలి వార్షికసభయందు చేసిన ప్రకటన సత్యమగుగాకయని ఆశించుటకంటె భారతప్రజానీకము చేయకలిగినది వేరేమియులేదు. ...

...ఏవిధముగ దోహదము చేయునో తెలుపలేదు. ప్రభుత్వ సన్న పొదుపు విధానముతోపాటు, పన్నుపసూలు విధానముకూడ మార్పు చెందిన గాని ద్రవ్యమార్కెట్ సంచేర్పడిన ప్రతిష్టంభనము పరిష్కారమగుటకుగల యవకాశము లేదు.

ద్రవ్యోల్బణము విషయములో ఆర్థికమంత్రి వెల్లడించిన అభిప్రాయములుకూడ పూర్వపు అభిప్రాయములకు కొంతవరకు భిన్నముగనే యున్నది. చలామణియందున్న ద్రవ్యము అధికముగనున్నదని అంగీకరించిరి గాని, ఆ అధిక ద్రవ్యము ఏవర్గపరమై యున్నదో తెలియుటలేదనిరి. అది తెలియునంత కాలము ప్రభుత్వము ద్రవ్యోల్బణ ప్రమాదమును అరికట్టుటకు ఎన్ని ప్రయత్నములు చేసినను ఫలితము ఉండదు. వ్యాధియొకటి చికిత్స మరొకటి యగును. ఇంతవరకు ప్రభుత్వవ్యవహార విధానము ఇట్లున్నందుననే రెండు సంవత్సరముల నుండి ప్రయత్నించుచున్నను ఈ ద్రవ్యోల్బణ ప్రమాదమును అరికట్టజాలకుండిరి.

ప్రభుత్వమునకు నిర్దిష్టమైన కార్యక్రమము లేనందుననే ద్రవ్య మార్కెట్‌నందు ప్రతిష్టంభన ...

ఆసియా దూరప్రాచ్య రాజ్యాల పునరుద్ధరణ

భారతప్రతినిధి రాజీ పథకం

రష్యా, పశ్చిమరాజ్యాల దృక్పథాలను సమన్వయించుటకు ప్రయత్నం

బాంకాక్, ఏప్రిల్ 4: ఆసియా దూరప్రాచ్య దేశాల కమీషన్ ఇక్కడ సమావేశమైనప్పటినుంచీ సోవియట్ రష్యాకు పశ్చిమరాజ్యాలకు మధ్య నానాటికి పెరుగుచున్న విభేదాలను తొలగించుటకు భారతదేశం నేడు సౌకర్యం కల్గించుకొన్నది. ఆసియా రాజ్యాల పునరుద్ధరణకు సోవియట్ రష్యా, పశ్చిమ రాజ్యములు తయారుచేసిన ప్రతిపాదించిన ప్రణాళికలు పరస్పర భిన్నములై యుండుటచేత ఉభయుల దృక్పథములకు మధ్యే మార్గంగా, భారత ప్రతినిధివర్గ నాయకుడు బి. ఎస్. అవార్కర్ ఒక రాజీ పథకం సూచించాడు. ఈ పథకంపై రేపు సీటింగు జరుగుతుంది. ఈ రాజీ పథకం ప్రతిపాదించుటలో భారతదేశమునకు ఎటువంటి స్వార్థ ప్రయోజనాకాంక్ష లేదని సత్తించవలసినదిగా ఆడార్కర్ కమీషన్‌లోని అన్ని రాజ్యాల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశాడు.

పరిశ్రమ, వ్యాపారము, వీటికి సంబంధించిన కమిటీ, సోకవానిని యేర్పాటు చేయవలెనని యీ కమిటీలో, ఆసియా దూరప్రాచ్య ఆర్థిక కమీషన్ సభ్యులకు, అసోసియేట్ సభ్యులకు ప్రవేశముండవలెనని, ఆసియా పునర్నిర్మాణ ఐక్యరాజ్యసమితి ఆసియా దూరప్రాచ్య దేశముల ఆర్థికకమీషన్ తయారుచేసే ...

అలగప్ప చెట్టియార్ సాంకేతిక కళాశాల

ఇండియా ప్రభుత్వపు గ్రాంటు

మద్రాసు, ఏప్రిల్ 4: అఖిలభారత సాంకేతిక విద్యావ్యవస్థవారి సూచనల ననుసరించి అలగప్ప చెట్టియార్ "టెక్నాలజీ కాలేజీ భవనములనిమిత్తం రు 2, 92, 000 సామానులు, పరికరములనిమిత్తం 1, 3, 000 ఇండియా ప్రభుత్వ విద్యామంత్రివర్గము వారు మంజూరుచేసినట్లు విచారణవల్ల తెలియుచున్నది. కెమికల్ ఇంజనీరింగు టెక్స్‌టైలు టెక్నాలజీ డిపార్టుమెంటుల ఏర్పాటుకు అనుమతించి ఏటా 40 వేలు మొదటి డిపార్టుమెంటుకు, 30 వేలు రెండవ డిపార్టుమెంటుకు మంజూరు చేసిరి.

సూచనలననుసరించి విద్యార్థుల సంఖ్య పెంచుటకున్నూ, వివిధరాష్ట్రములనుండి వచ్చు విద్యార్థులకు చేర్చుకొనవలెనే షరతువిధించి ఈ గ్రాంటు ఇవ్వబడినది.

శ్రీరామ క్రతువు

వసంత నవరాత్రి ఉత్సవము

వసంత నవరాత్ర్యుత్సవముల సందర్భముగ, లోక కళ్యాణార్థమై చెన్నపురి పావులు క్రతునిర్వాహక సంఘముగా ఏర్పడి శ్రీరామ క్రతువును దేవరాజ ముదలినీధి చెన్నకేశవ పెరుమాళ్ కోవెలలో అత్యంత వైభవముతో జరుపుచున్నారు. అనుదినమూ వేనవేలు భక్తులు ... తిలకించుచూ భగవద్భక్తిలో పాల్గొనుచున్నారు.

...

కొడాలిగ్రామంలో పోలీసుకాల్పుల వివరాలు

మచిలీపట్నం, ఏప్రిల్ 4: దివి తాలూకా కొడాలిగ్రామంలో మొన్న శనివారంనాడు పసప్రదర్శన ఆటల పోటీల సందర్భంలో ప్రజలపై పోలీసులు కాల్పులు జరపడానికి గల కారణాలు, కాల్పుల సంఘటనకు సంబంధించిన మరికొన్ని వివరాలు తెలిసినవి.

తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ... గ్రంథాలయ ... కొడాలి గ్రామంలో చుట్టూ తడకలచే కట్టబడిన ఆవరణలో పసప్రదర్శన ఆటల పోటీలు ఏర్పాటు చేయబడినవి. ఈ ప్రదర్శనము, ఆటల పోటీలను ఒకవారం రోజులపాటు జరుపుటకు నిశ్చయమైనది. జిల్లా మేజిస్ట్రేట్ అనుమతితో, ప్రదర్శనవద్ద పోలీసు బందోబస్తు పెట్టబడింది.

చల్లపల్లి స్పెషల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఇబ్రహీం, ప్రత్యేకసాయుధపోలీసు హవల్దార్, ... ఒక ప్రత్యేక సాయుధపోలీసు కానిస్టేబిల్, లాఠీలతో మరి ముగ్గురు కానిస్టేబిల్స్ ఆవరణలో కాపలా ఉంచబడ్డారు. హవల్దార్ దగ్గర ఒక స్టెన్ తుపాకి ఉన్నది. ... ప్రదర్శనకు రెండు ఫర్లాంగుల దూరంలో ఒక యింట్లో ఉన్నారు. ... మొదలైన ఆటలను అక్కడ చేసిన ప్రజలు చూస్తూ ఆవేశంతో ... ప్రదర్శన కన్పించకపోవడంచే, నిల్చొని గోల చేయడం సాగించారు, ఆర్గనైజింగ్ కార్యదర్శి విజ్ఞప్తి ప్రకారం పోలీసులు లాఠీలతో వచ్చి నిల్చొన్నవారిని కూర్చొనమని ...

తిరువాన్కూర్ కొచ్చిన్ సమ్మేళనం

సంస్థానశాఖ కమిటీ నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: తిరువాన్కూర్ కొచ్చిన్ సంస్థానముల సమ్మేళనకు సంబంధించి సమస్యలను పరిష్కరించుటకు గాను ఒక కమిటీ నియమింపబడినట్లు భారత ప్రభుత్వ సంస్థానశాఖ నేడొక ప్రకటన చేసినది. ... కొచ్చిన్ మంత్రి గోవిందమీనన్ కొచ్చిన్ తరపున, ... తిరువాన్కూర్ తరపున సభ్యులుగా వుంటారు. సంస్థాన శాఖ సహాయకార్యదర్శి యూ. యం. బూచ్ అధ్యక్షుడుగా వుంటారు.

అప్పటికి రెండుసంస్థానాలు ఐక్యమై ఒకే ప్రభుత్వం క్రింద పాలింపబడగలవని ... చెప్పెను.

బెల్లంపల్లి బొగ్గుగనుల కార్మికుల సభ

బెల్లంపల్లి, ఏప్రిల్ 3: ఇక్కడి బొగ్గు గనులలో పనిచేయుచున్న కార్మికులు మొన్న పి. సత్యనారాయణగారి అధ్యక్షతను ఒక సభ జరిపిరి. ప్రత్యేకాహ్వానంపై ... ప్రసంగిస్తూ యిట్లు చెప్పిరి. "హైదరాబాదు సంస్థానంలో బొగ్గు పరిశ్రమ చాల ముఖ్యమైనది. ఇందులో ప్రతిదినం 20 వేలమంది కార్మికులు పనిచేయుచున్నారు. అయితే యీ పరిశ్రమ ప్రయివేటు కంపెనీ యాజమాన్యాన నడుస్తోంది. ఇది కార్మికుల సుఖజీవనంలో గానీ పరిశ్రమ అభివృద్ధిలో గాని ...

...

మెసెలలో కాశ్మీర్ జాతీయమహాసభ

త్వరలోనే నూతన సభ్యత్వ కార్యక్రమ సమాప్తి

శ్రీనగర్, ఏప్రిల్ 4: జమ్మూ కాశ్మీర్ జాతీయ ముస్లిం మహాసభలో ఈ ఏడాదికి విరివిగా సభ్యులను చేర్పించడానికి కార్యక్రమం తీవ్రంగా సాగుచున్నది. ఇప్పటివరకు ... లక్షల సభ్యత్వ దరఖాస్తు ఫారములను పంచిపెట్టినట్లు మహాసభ కేంద్రకార్యాలయం ప్రకటిస్తున్నది. మార్చి మొదటివారంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈ నెలాఖరులో సమాప్తం కానున్నదని, నూతన సభ్యులందరితోను మహాసభను మేమాసంలో జరపడానికి పిలవబడుతుందని తెలుస్తున్నది.

బొంబాయి మేయర్‌గా పాటిల్ ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్ 4: బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడున్నూ, కాంగ్రెసు మునిసిపల్ పార్టీ నాయకుడున్నూ అయిన ఎస్. కె. పాటీలుగారు బొంబాయి మేయరుగా నేడు ఎన్నికొనబడిరి. మేయర్ పదవికి పాటీలుగారితో పోటీ చేసిన సోషలిస్టు సభ్యుడు వి. ఎస్. ... ఓడిపోయిరి. పాటీలుగారికి 73 వోట్లు ... గారికి 31 వోట్లు వచ్చెను. పురపాలక సంఘంలో కాంగ్రెసు పార్టీకి 68 మంది సోషలిస్టు పార్టీకి 28 మంది సభ్యులు ఉన్నారు. మేయరుగా ఎన్నిక అయినతర్వాత ఎస్. కె. పాటీలుగారు సభ్యులను ఉద్దేశించి ...

వివిధరాష్ట్రాలకు కేంద్రప్రభుత్వం అప్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: 1948-49 ...

బెజవాడలో కుంభవృష్టి

బెజవాడ, ఏప్రిల్ 4: ...

కాశ్మీర్ కమీషన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ...

శ్రీమతి విజయలక్ష్మి స్వదేశాగమనం

బొంబాయి, ఏప్రిల్ 4: ...

జాజ్‌బతే ముజాహిద్ పత్రికపై నిషేధం

హైదరాబాద్, ఏప్రిల్ 4: ...

జాతీయవారం

రంగాగారి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ...

ఇండో చైనా యుద్ధం

హాంకాంగ్ వద్ద సంక్షోభం

సైగాన్, ఏప్రిల్ 4: ...

సిరియా భవితవ్యం

డమాస్కస్, ఏప్రిల్ 4: ...

లైసెన్సులేని గోదుమ వ్యాపారస్థుల అరెస్టు

మచిలీపట్నం, ఏప్రిల్ 3: ...

ఉపాధ్యాయునికి సన్మానం

తెనాలి, ఏప్రిల్ 3: ...

అనాధ స్త్రీలకు సహాయం

హైదరాబాద్, ఏప్రిల్ 4: ...

సంస్థాన కాంగ్రెస్‌లో ముస్లింలు

హైదరాబాద్, ఏప్రిల్ 4: ...

వనస్పతి నుంచి వేరుగులు ఇంకా తెలియలేదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ...

న్యూయార్క్‌లో సమితి సర్వ సభ్యసమావేశం ప్రారంభం

దక్షిణాఫ్రికా భారతీయుల సమస్యపై అధినివేశ ప్రభుత్వ వైఖరిని వివరిస్తు సెటిల్వాడ్ ప్రకటన

ఫ్లషింగ్ (న్యూయార్క్), ఏప్రిల్ 5: గత సంవత్సరము ప్యారిస్ సమావేశములో పరిష్కారము కాకుండ నిలిచియున్న కార్యక్రమ పట్టికను విచారించి పరిష్కరించుటకై నేడు ఐక్యరాజ్య సమితి జనరల్ ఎసెంబ్లీ యిచ్చట సమావేశమయ్యెను.

...

భారతీయులయెడల ద. ఆఫ్రికా ప్రభుత్వ వైఖరి

సెటిల్వాడ్ ప్రకటన

న్యూయార్క్, ఏప్రిల్ 4: ద. ఆఫ్రికా భారతీయులయెడల అదేశ ప్రభుత్వము అవలంబించుచున్న వైఖరికి సంబంధించిన సమస్యకు భారత జేశము అత్యంత ప్రాధాన్య మొసంగుచున్నదని ఐక్యరాజ్యసమితి జనరల్ ఎసెంబ్లీ సభలో భారత రాయబారవర్గ నాయకుడు శ్రీ ఎమ్. సి. సెటిల్వాడ్ గారు సెలవిచ్చుట సర్వ ప్రారంభము కానున్న సమయమున ప్రకటించిరి.

"ద. ఆఫ్రికా ప్రభుత్వమువారు మా దేశస్తుల యెడల యిదివరకంటె మరింత కఠినమైన వైఖరి నవలంబించుచున్నారు. ..."

బొంబాయిలో రాష్ట్రపతి నిర్విరామ కార్యక్రమం

3 రోజులపాటు మకాము

బొంబాయి, ఏప్రిల్ 4: కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ పట్టాభి సీతారామయ్య గారు ఏప్రిల్ 7వ తేదీన ఇక్కడకు వచ్చి, 3 రోజుల పాటు నిర్విరామ కార్యక్రమములలో పాల్గొన నున్నారు.

అధ్యక్షపదవి నలంకరించిన పిదప ఆయన బొంబాయికి వచ్చుట ఇదే మొదటి సారి గనుక కాంట్రాక్టరు, వ్యాపారవర్గముల ... బొంబాయి రాష్ట్ర కాంగ్రెసు కమిటీ, నగరమందలి మరియితర సంస్థలు ...

త్రావణకూరలో మత్స్య యూనియన్ రద్దు

రాజస్థాన్‌లో కలయిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ఆల్వార్, భరత్‌పూర్, ధోల్‌పూర్, కరౌలి సంస్థానాలతో ఏర్పడిన మత్స్య యూనియన్ ...

సంస్థానశాఖ ప్రకటన

"... ఈ సంఘమువారు సమర్పించిన నివేదికను ప్రజాభిప్రాయమును తెలిసికొనుటకు గాను ఒక కమిటీని యేర్పరుప సంస్థానశాఖవారు నిశ్చయించిరి. ఈ సంఘమువారు ... ఈ మాసాంతములోపుగా తమ నివేదికను సమర్పింపగలరు."

తొటపల్లి గూడూరులో కొట్లాట

ఒకని మరణం: ముగ్గురి అరెస్టు

నెల్లూరు, ఏప్రిల్ 4: ఇక్కడకు 10 మైళ్ళ దూరంలోగల తొటపల్లి గూడూరు గ్రామంలో నిన్న కొట్లాట జరిగి ఒకరు మరణించిరి. ...

సెంట్రల్ పాలిటెక్నిక్ వార్షిక దినోత్సవము

... శ్రీ యస్. కే. అంబాగారు వార్షిక నివేదికచదివిరి. కొంతసేపు వినోద ప్రదర్శనములు జరిగినాక యం. పి. ట్లూ. పరిష్ గారి వందన సమర్పణముతో కార్యక్రమము ముగిసెను.

అట్లాంటిక్ స్థైర్య బలం

..., ఏప్రిల్ 4: ... 332, ... 1వ ... లక్షల 1,148,300 మంది వున్నారు ...

రష్యా సంఖ్య 4,050,000 ... యూరపు రాజ్య సంఖ్య 1,121,000.

... పశ్చిమరాజ్యాలకందు... అధిక సౌకర్యాలు; ఉక్కు ఉత్పత్తి ...; బొగ్గు ఉత్పత్తి ...; నౌకల 34 ...

ప. గో. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవికి అల్లూరి సత్యనారాయణ ఎన్నికైనట్లు ఎన్నికల విచారణ సంఘం

భీమవరం, ఏప్రిల్ 5: ... జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ ఎన్నికలలో శ్రీ వి. వెంకటాయణ గారి అధ్యక్షుని ఎన్నిక పై శ్రీ అల్లూరి సత్యనారాయణగారు ఇచ్చిన పిటీషనును, జిల్లా విచారణ సంఘంవారు విచారించి, సత్యనారాయణగారే జిల్లా కాంగ్రెసు అధ్యక్షులని నిర్ణయిస్తూ నిన్న తీర్పిచ్చిరి. శ్రీ అల్లూరి సత్యనారాయణకి 79 ఓట్లును, శ్రీ వి. వెంకటనారాయణగారికి 78 ఓట్లును వచ్చినవి. శ్రీ వెంకటనారాయణగారికి అధ్యక్షుడుగా ఎన్నికైన కార్యక్రమమంతా అక్రమమని విచారణ సంఘంవారు త్రోసిరి.

అంటువ్యాధుల వ్యాప్తి

జిల్లా మున్సిఫ్ మహమ్మద్ ఖ్యాల్ సాహెబ్ గారి 5, 3 సం॥ లున్న గల యిద్దరు కుమార్తెలు, 17 సం॥ లున్న గల కుమార్తె అకస్మాత్తుగా మరణించిరి. పట్నంలో కలరా, మశూచి తీవ్రంగా ఉండుటచే వారు మరణించుటకు ఇదే కారణమేమోనని అనుమానపడుచున్నారు. (స్వ. వి.)

కాంగ్రెస్ సానుభూతి పరుని హత్య

హైదరాబాద్, ఏప్రిల్ ...: ... జిల్లా ... గ్రామంలో సాయుధ కమ్యూనిస్టుల సంఘం ఒక ... అను ఒక కాంగ్రెస్ సానుభూతిపరుని ఎత్తుకొనిపోయి నిన్న కాల్చిచంపినారని ... కార్యవర్గం నేడు తెలిపినది. ... 12 మైళ్ళ ... గ్రామస్థులు ... రక్షింపలేకపోయిరి. ...

మోపినా జలాశయ కొత్త భవనం ప్రారంభోత్సవం

చెన్నపట్నం, ఏప్రిల్ 5: మద్రాసు గవర్నరు భావనగర్ మహారాజా గారు నిన్న సాయంత్రం మెపినా జలాశయం ...

అట్లాంటిక్కు ఒడంబడికపై సంతకాలు

(1వ పేజీ తరువాయి)

ఫ్రాన్స్, బెల్జియము, కెనడా, లక్సెంబర్గ్‌లతోపాటు వ్యవస్థాపక సభ్యత్వం గల నెదర్లాండ్సు విదేశాంగ మంత్రి అయిన డాక్టరు స్టిక్కర్ ఇలా చెప్పాడు:

"ఐక్యరాజ్యసమితి ద్వారా ప్రపంచ శాంతి సాధ్యమైనంతవరకు ... ఈ ఒడంబడికపై సంతకాలు ... దానితో బాటు చిరస్థాయిగల శాంతి, భయమునుండి విముక్తి ... మనకు అందుబాటులోనికి వస్తున్నవి."

... విదేశాంగమంత్రి ... ఇలా అన్నాడు:

"ఈ ఒడంబడికపై సంతకం ద్వారా ... నాగరికతను ప్రపంచంలో గల ఉన్నత స్థానాన్ని రక్షించుకోవలసిన అవసరం తీవ్రంగా ఉన్నదని అన్నాడు.

ఐక్యరాజ్య సమితి సభ్యత్వంలో లభ్యమయ్యే రక్షణకన్న అధికమైన రక్షణను సాధ్యం చేస్తున్నదని ... విదేశాంగ మంత్రి హాల్వర్డ్ లాంగ్ అన్నాడు.

ఈ ఒడంబడిక ద్వారా సామ్యవాదంతో శాంతి భద్రతలను సభ్యులు కాపాడుకుంటారని ... బ్రిటిష్ విదేశీ వ్యవహారాలమంత్రి బెవిన్ ... హెచ్చరించాడు.

ఇటువంటి ప్రబల రక్షణ ఒడంబడిక ఇదివరలో జరిగిఉండలేదని బెల్జియం విదేశాంగమంత్రి పాల్ హెన్రీ స్పాక్ ప్రకటించాడు.

ఫ్రాన్సుకూ రష్యాకూ గల ఒడంబడిక ... ఈ అట్లాంటిక్ ఒడంబడికకూ మధ్య వైరుధ్యం లేదని ఫ్రెంచి విదేశాంగ మంత్రి రాబర్ట్ షుమాన్ చెబుతూ, "వివిధ అవసరాలను ఎదుర్కొనడానికి వివిధమైన జాగ్రత్తలు తీసుకోవలసి వుంటుంది" అన్నాడు.

మంత్రులు సంతకాలు పెట్టడానికి ముందు అధ్యక్షుడు ట్రూమన్ ప్రసంగిస్తూ, ఈ ఒడంబడిక ... "ఈ ఒడంబడిక ... ఆత్మరక్షణ ... చేసుకొనే యత్నంచేసినచో ఈ ఆర్థిక సహకారము ఫలించజాలదు.

1914 లో గాని 1939 లో గాని ఇటువంటి ఒడంబడిక అమలులో ఉన్నట్లయితే గతించిన రెండు ప్రపంచ సంగ్రామములు నివారించడానికి వీలయ్యేది." అని ట్రూమన్ ముగించెను.

అమెరికన్ సెనేట్ ఆమోదానికి ఆటంకం కాల్యం అడ్డం రాలేదు

వాషింగ్టన్, ఏప్రిల్ 5: 12 రాజ్యాల అట్లాంటిక్ ఒడంబడికను అమెరికన్ సెనేట్ ... ప్రతికూల్యము, ఒడంబడిక ఆమోదమునకు కావలసిన మూడింట రెండువంతుల మెజారిటీ ఓటుకు అడ్డం రాలేదని అధికార వర్గాలు చెప్పుచున్నారు. ఒడంబడికను అధ్యక్షుడు త్వరలో సెనేట్‌కు పంపనున్నాడు.

'ప్రావ్డా' నిరసన

మాస్కో, ఏప్రిల్ 4: రష్యన్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ... అట్లాంటిక్ ఒడంబడిక ...

... ఇంగ్లాండులో ... అధినివేశరాజ్యాలలో అమెరికా ఆధిక్యం వహింపగోరుచున్నదని ప్రావ్డా పత్రికలో వ్రాయబడెను.

డెన్మార్క్, నార్వేలకు సోవియెట్ ఆక్షేపణ

కోపెన్‌హేగన్, ఏప్రిల్ 4: అట్లాంటిక్ ఒడంబడికలో డెన్మార్కు చేరుచున్నందుకు సోవియెట్ రష్యా కోపెన్‌హేగన్‌లోని తన ప్రతినిధి ద్వారా నేడు ఆక్షేపణను తెలియజేసెను.

ఆక్షేపణపత్రంలో క్రొత్త విశేషమేమీలేదుగాని, దానిని తెల్లవారుఝామున 3 గంటలవేళ అందజేయుట మాత్రం వింతగానున్నదని ఒక దేశపు అధికారి చెప్పెను.

ఇదేవిధమైన ఆక్షేపణను ఆస్లోలోని సోవియెట్ రాయబారవర్గము నేడు నార్వేజియన్ విదేశాంగ కార్యాలయమున కందజేసెను.

ప్రధానమంత్రి విస్పష్ట ప్రకటన

(1వ పేజీ తరువాయి)

పండిట్ నెహ్రూను ప్రశ్నించెను.

"నేను ఆ ప్రకటనను మార్చలేదని ...

... అట్లాంటిక్ ఒడంబడికను చేరనీ భారత ప్రభుత్వం మింకవరకూ చేసుకోలేదనీ, చేసుకోవలెనని భావించుటలేదనీ విదేశాంగ ఉపమంత్రి డా॥ బి. వి. కేస్కర్ శ్రీ ఎచ్. వి. కామత్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పెను.

అమెరికా, చైనా, ఫిలిప్పైన్సు, జకోస్లోవేకియా, ఆఫ్ఘనిస్తాన్, భూటాన్, యెమెన్, ఇరాన్‌లతో స్నేహ, వ్యాపార ఒడంబడికలను చేసికొను విషయమై ప్రభుత్వం మాలోచించుచున్నదనీ, ఇటలీ, ఫ్రాన్సు, రష్యా, పోలెండు, స్వీడెన్, ఫిన్లెండు, సోవియెట్ జర్మనీ, హంగరీ, బెల్జియం, ఆస్ట్రియా, సింహళం, ఈజిప్టు, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, టిబెట్, ఇరాక్, ... సమానులతో కూడా వర్తక వ్యాపార ఒడంబడికలను కుదుర్చుకోవలెనని ఆలోచించుచున్నట్లు డా॥ బి. వి. కేస్కర్ కామ్స్ ... ప్రదర్శించెను.

కామత్:—"అమెరికాతో చేసుకోదలచిన స్నేహ ఒడంబడిక, రష్యాతో ఒడంబడిక ఒకే మాదిరివేనా?"

జవాబు:—కాదు.

కామత్:—అమెరికా ప్రాబల్యం క్రింద ఒకటి, రష్యా ప్రాబల్యం క్రింద మరొకటి ప్రపంచం రెండు శిబిరాలుగా విభక్తమగుచున్న సమయంలో భారత ప్రభుత్వము రష్యాతో మరియు అమెరికాతో నే స్నేహసంధిని చేసుకోవలెనని ఏల కోరుచున్నది?"

జవాబు: "కొద్దికాలము క్రిందట ఇదే మాదిరి ప్రశ్నకు నేను జవాబు చెప్పియుంటిని. భారతప్రభుత్వము అన్ని దేశములతోనూ సంధి, స్నేహము చేసుకొన గోరుచున్నది."

మత్తాయ్ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

... వివరము తేలవలసివచ్చినది. కాబట్టి దేశప్రజలతో సహకరించవలసినదనీ, వారి ప్రయత్నములకు తగిన ప్రతిఫలము సిద్ధించగలదని పారిశ్రామికులకు ధైర్యముతో చెప్పగలను. ఇప్పట్లో వారికి భయపడవలసినది యుండదు." అని డా॥ మత్తాయి గారు సూచనచేసిరి.

అధిక చలామణిని గురించి మాట్లాడుతూ డా॥ మత్తాయిగారిట్లు చెప్పిరి. "అధిక చలామణి అనేమాట అవసరమైనదానికన్న ఎక్కువగా పునశ్చరణ చేయబడుచున్నది. అధిక చలామణిఅనగా, పైకం అధికంగా యుండి, వస్తువులు అతి తక్కువగా యుండుట అని చిన్నప్పుడు పాఠ్యపుస్తకాలలో నేర్చుకుంటిని. ఈ పైకం ఎక్కడున్నదా అని తెలిసికొన ప్రయత్నించాము. ప్రతిచోటునుండి ధనమాంద్యాన్ని గూర్చి సమాచారమే వస్తున్నది. ఎక్కడా డబ్బు నోరకటంలేదు. ఒకవేళ గ్రామప్రాంతాలలో ఈ పైకంఅంతా ఉన్నదా అనుకొన్నాను. అనుకొని పార్లమెంటులో అమాట చెప్పాను కాని గ్రామసీమనుండి వచ్చిన ప్రతినిధులు అక్కడ మిగులుపైకం అనేదిలేదని నారు.

అలాగే బట్టలుకూడా కుప్పలు కుప్పలుగా పడియున్నాయి అన్నారు. పైకం అనేది అధికంగాఉండి, వస్తువులు తక్కువగా యుండినట్లయితే, గుడ్డవంటి అత్యవసరమైన వస్తువులు కుప్పలుగా పడియున్నవంటుట అసంభవము. కాబట్టి అధిక చలామణి అనునది మనకు ఎదురైనది అనుట పొరపాటు.

... ధనమాంద్యానికి కారణములు 1. వస్తువులపై ... 2. ... 3. ... నది 3. తాత్కాలిక అస్సెస్మెంటు నిన్నయుంచి ఆదాయపుపన్ను ను అతిముఖ్యముగా కీర్తుంగా ప్రభుత్వం గత కొద్దిమాసాలు వసూలుచేసినది. అందువల్ల పైకంకోసం పారిశ్రామికులు బ్యాంకులను ఆశ్రయపవలసి వచ్చినది.

ధనమాంద్యానికి కారణమిచ్చిన కారణాలన్నీ త్వరలో సర్దుకొనగలవు. తాత్కాలిక అస్సెస్మెంటు నిన్నయుంచి, ముందుగా పన్నువసూలు చేయకుండకల్లే, పన్నులు చేసినంతవరకు వచ్చే సంవత్సరము పైకానికి అవసరంఉండదు.

శ్రీనిడదవోలు వెంకటరావు గారికి సతీ వియోగము

మద్రాసు, ఏప్రిల్ 5: మద్రాసు విశ్వవిద్యాలయంలో తెలుగు పరిశోధన శాఖకు చెందిన శ్రీ నిడదవోలు వెంకటరావుగారి భార్య నిన్న ఉదయము మరణించిరి. ఈమె కొంతకాలం క్యాన్సరుతో బాధపడుచుండెను.

వయోజన విద్యా కేంద్రాలు

హరిసర్వోత్తమరావుగారి ప్రకటన

అనంతపురం, ఏప్రిల్ : ఆంధ్రదేశ వయోజనవిద్యా గౌరవ డైరెక్టరు గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు ఇట్లు వ్రాసిరి: 1948-49 లో ప్రభుత్వ వయోజన విద్యా శిక్షణా కేంద్రాలలో శిక్షణ పొందినవారు తెలుగు ప్రాంతాలలో 200-250 మంది ఉన్నారు. వీరందరూ వయోజన విద్యా కేంద్రాలు పెట్టుకొనుటకు అర్హులు. విద్యాశాఖ నిబంధనల ప్రకారం వీరు కేంద్రము స్థాపించిన గూడుమా సాలలోగా డిప్యూటీ ఇన్‌స్పెక్టరు ద్వారా జిల్లా రాబడి అధికారికి గుర్తింపు (రికగ్నిషన్) కలిగించగా దరఖాస్తు పెట్టుకొనవలెను. వీరు విద్యాలయం పెట్టిన సంగతి నిజం వస్తేగాని కావలసియుండును. కాబట్టి విద్యాధికారుల రికగ్నిషను కొరకు మందే కేంద్రాలు పెట్టినవారికి దీపాలకు నూనె వస్తువులు ఇయ్యించటం సత్యం. ఇట్లుండగా 1948-49 లో కొందరు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు దరఖాస్తు దాఖలును, కేంద్రములు పెట్టరాదని నిరోధించివారని తెలియుచున్నది. ఇది పొరబాటు అభిప్రాయాలవల్ల కలిగింది. ఒక జిల్లాబోర్డు పెట్టిన కేంద్రాలను మూయించటానికి ప్రయత్నించినట్లు కూడ తెలియుచున్నది. శిక్షణ పొందిన వారు తమంతట కేంద్రాలు ఆరంభించుటకు ఒప్పుకొన్నారని దాని అర్థం. కాబట్టి శిక్షణపొందిన వారిచేత కేంద్రాలు స్థాపించుచున్నామని తెలిపితే, వాటిని తాము నడుపవలసింది అంతేకాని రద్దు చేయించ ప్రయత్నించటం అసలు ఉద్దేశం కాదని తెలుసుకొనవలెను.

1949-50 ఆరంభమయింది. గాంధీజీ వర్ధంతి నాటికి ప్రజలలో 50% మంది అక్షరాస్యులయ్యేటట్లు చేయవలసిందని భారత ప్రభుత్వంవారు కోరుతున్నారు. రాష్ట్రప్రభుత్వంవారు ఆర్థిక కారణాలచేత తమ ద్వారా బ్రహ్మాండమయిన ప్రయత్నం జరుపలేకపోయినా, ప్రతి హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలోను ఒక వయోజన కేంద్రం పెట్టుటకున్నా, ప్రతి హైస్కూలు అధ్యాపకుల ఒకటికి తక్కువ లేకుండా కేంద్రము ఏర్పర్చునట్లు ప్రోత్సహించుటకున్నూ ఆలోచిస్తున్నారు. దీనికి లేని నేస్తుగా ఉపాధ్యాయులు తమ ఉత్సాహాన్ని అలోచిస్తున్నారు. కాబట్టి లోగడ శిక్షణ పొందిన బోధకులు వెంటనే తమ ప్రాంతాలలో సహాయ కమిటీలు ఏర్పర్చుకొని కేంద్రము లారంభిస్తూ, తమ యజమానులకున్నూ, ఆ ప్రాంతపు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లకున్నూ తెలియ జేయవలెనని, ఎన్ని ఆటంకములు వచ్చినా వెనుదీయక యీ ఉత్తమ దేశాభిమాన కార్యక్రమాన్ని కొనసాగించవలసిందని కోరుచున్నారు.

హైస్కూల్ల ఉపాధ్యాయ బృందాలు యీ పనిలో బాగా తోడ్పడటానికి అవకాశం కలిగింది. కాబట్టి వెంటనే తను సమ్మతి నాకు వ్రాస్తే నాఅనుకూలం కొద్ది వచ్చి సలహా లియ్యటానికి సూచనలు చేయటానికి నాఓపిన కొలది ప్రయత్నిస్తాను.

ఆంధ్ర 'బి' కాంగ్రెస్ కార్యవర్గం

సికింద్రాబాద్, ఏప్రిల్ 2: ఆంధ్ర 'బి' కాంగ్రెసు [హైదరాబాదు, సికిందరాబాదు నగరములు] అధ్యక్షులుగా ఎన్నికయిన పండిత నరేంద్రజీ, రామనూర్తినాయుడు, కొండా లక్ష్మణ్‌గార్లు కార్యదర్శులుగను, హరిశ్చంద్ర హేడా, జ్ఞానకుమారి హేడా, డా॥ జి. ఎస్. మెల్కోటే, ఓ. శివశంకరశాస్త్రి, బద్రి విశాల్ పిట్టి, డా॥ చెన్నారెడ్డి, రామచంద్రరావు అంగూ, విద్యాంబరం గార్ల తో కార్యవర్గమును నియమించిరి. మరికొందరు సభ్యులను కూడ త్వరలో నియమింపబడెదరు. ఈ కార్యవర్గం యీ నెల 8 న సంస్థాన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయంలో సమావేశమగును.

డిస్మిస్ అయిన పోలీసు అధికార్ల అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 4: హైదరాబాద్ సంస్థాన పోలీసు శాఖనుండి డిస్మిస్ చేయబడిన ఇద్దరు ఆఫీసర్లు అరెస్టు చేయబడిరి. వీరు ముస్లింలకు ప్రభుత్వం పెద్ద పెద్ద పదవులు ఇచ్చి ముత్తాలిబ్‌ల సంబంధం లేనిచో వాళ్ల రజాకార్ల ప్రమాదం చేసెదమని భయపెట్టుచూ, యిప్పటికి బాగా డబ్బు చేసుకొన్నారట. ఈ విషయాలననుసరించి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ముస్లిం రక్షణా సంఘం

హైదరాబాదు, ఏప్రిల్ 4: ఖాసీం రజ్వీ తదితరుల అరెస్టు చేయబడినవారికి న్యాయరీత్యా సహాయం చేయుటకు గాను హైదరాబాదు ముస్లింల రక్షణ సంఘము (డిఫెన్సు కమిటీ) ఒకటి ఏర్పాటు చేసిరి. దీనికి నవాబ్ అలీయావర్ జంగ్ బహదూర్ అధ్యక్షుడుగా ఉన్నారు.

నగరములోని బస్సు సర్వీసు

మంత్రిగారి తనిఖీ

చెన్నపట్నం, ఏప్రిల్ 4: రవాణాశాఖా మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఖాదీగాడ్డు లైను 11 నెం. బస్సులో ఎక్కి త్యాగరాయ నగరమునకు, త్యాగరాయ నగరమునుండి పార్కు స్టేషనుకు బస్సులో ప్రయాణము చేసి అనకండక్టర్లు ఎట్లు పనిచేయుచున్నారో స్వయముగా చూసి తెలుసుకొనిరి. ఆ కండక్టర్లు తమకు ఎట్టి కష్టములు లేవనియు, ప్రయాణీకులు తమకు ఎట్టి కష్టములు లేవనియు మంత్రిగారికి చెప్పిరి.

చెన్నపట్నం నుంచి కాళహస్తి మీదుగా తిరుపతికి శనివారం బయలుదేరి ఆదివారం రాత్రికి చెన్నపట్నమునకు తిరిగి వచ్చు మొదటిబస్సు యాత్రికుల నిన్న మొదటివారి సంభవించెను. యాత్రికులు సుఖముగా యాత్ర చేసుకుని వచ్చామని తెలిపిరి. శనివారము నాడే గాక, ఇతర దినములందు గూడ తగినంతమంది యాత్రికులు ఉన్నచో బస్సులు ఏర్పాటు చేయవలసినదిగా మంత్రిగారు రవాణా అధికారులకు సూచనలిచ్చిరి.

సిటీబస్సు అంచెల ఏర్పాటు

మదరాసు, ఏప్రిల్ 4: సిటీ బస్సు అంచెల ఏర్పాటు బస్సురేటు 0-4-0 కు మించకుండా నిర్ణయము, అరమైలులోపును చార్జీనుండి మినహాయించుట మొదలగు మార్పులనుగురించి పరిశీలన జరుగుచున్నదని ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేను పత్రికావిలేఖరులతో చెప్పిరి.

ఈ మార్పులు ఏప్రిల్ 15 నుండి అమలులోనికి రావచ్చునని కూడా తెలిపిరి.

జిల్లా సలహా సంఘాలు

బస్సు పర్మిట్లు ఇచ్చుటను, మార్గములు నిర్ణయించుటను ప్రభుత్వమువారు నిర్ణయించిన సలహా సంఘములు కొద్దిరోజులలో అమలులోనికి రాగలవు. అవియా జిల్లాలలో జిల్లా కలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు, మరియు అనధికార సభ్యులు ఆసంఘములందు ఉండగలరు.

జమీందారీ శాసనము

పరిహార నిబంధనలు కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందవలెను

చెన్నపట్నం, ఏప్రిల్ 4: జమీందారీ బిల్లుకు గవర్నరు జనరల్ అనుమతించుచూ మద్రాసు ప్రభుత్వమునకు నిన్న తంతిని పంపించిరి. వివరములు తెలుపుచూ ఒక జాబు కూడా సంపుచున్నారని తెలియుచున్నది. నిన్న తంతి చేరుట తోడనే ప్రధాని, రెవెన్యూ, లాశాఖా మంత్రులు ప్రధాని ఇంట కొంతసేపుచేరి భవిష్యత్కార్యక్రమమును గూర్చి చర్చచేసిరి.

లాశాఖా మంత్రి మాధవమీనన్‌గారు శ్రీ కళా వెంకట్రావుగారికి ట్రంకు ఫోను పై అభినందనలు అందచేయగా నాకొక్కనికే కాదు, ఈ అభినందన సంపదకు నా సహోదరులైన మీరందరూ, రాష్ట్రవాసులందరూ అనుభవింప అర్హులు అని వారు చెప్పిరి.

పరిహారము, సందర్భమున నిబంధనలను తయారుచేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వ అనుమతిపొందవలెనని కేంద్రాధికారులు మద్రాసు ప్రభుత్వమునకు సూచించిరటుల తెలియుచున్నది.

గనులు, ఇత్యాదివ్యవహారములలో పరిహారము రొక్కరూపముగా ఎంత ఉండవలెనో, పత్రరూపముగా ఎంత ఉండవలెనో ఈ నిబంధనలు నిర్ణయించగలవు.

మద్రాసు ప్రభుత్వము నాలుగు మూడు రోజులలో ఈ జమీందారుల పరిహారవ్యవహారమును కేల్చ ఎంచుచున్నారు. ప్రస్తుతం రెవెన్యూ మంత్రి సీతారామరెడ్డిగారు నిన్న పూర్వ రెవెన్యూ మంత్రి కళా వెంకట్రావుగారికి బిల్లు శాసనమైనందుకు అభినందనలు తెలిపిరి. వారు ప్రస్తుత మంత్రికి ప్రత్యభినందనలు తెలిపిరి.

గుడివాడ మునిసిపల్ చైర్మన్‌పై ఎన్నికల పిటిషన్ కొట్టివేత

మచిలీపట్నం, ఏప్రిల్ 3: కృష్ణాజిల్లా జడ్జి శ్రీ కె. పి. ఎల్. నరసింహంగారు ఎన్నికల కమిషనరు హోదాలో, గుడివాడ పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ గోగినేని వెంకట సుబ్రహ్మణ్య సుబ్బారావు ఎన్నికను గూర్చి వచ్చిన పిటీషను, కొట్టివేసి, సుబ్రహ్మణ్యం గారి ఎన్నికను ఖాయం చేసిరి. మూడు సేరుల్తో ఓటింగు జరిగినప్పటికీ, ఆయనకు సగానికి గాని, వారి పిటీషనుకు గాని సంబంధం లేదు అనుకొని కోరుటకు జడ్జిగారు పిటీషను త్రోసివేసిరి. (స్వ. వి.)

వ్యవసాయాదాయ పన్ను

ఇతరరాష్ట్రములో

మదరాసు, ఏప్రిల్ 4: వ్యవసాయాదాయపన్ను ఇండియా ప్రభుత్వమువారి కించి మదరాసు ప్రభుత్వ పన్ను ఇతరరాష్ట్రములలో చున్నదీ, ఎంతవరకున్నది వివరములు సేకరించిరి.

రాష్ట్రప్రభుత్వమునకు రాబోవు సంవత్సరంలో వ్యవసాయాదాయపన్ను విధింపు తాముఖ్యమైన బొంబాయి రాజధానిలో యము పై పన్ను విధింపు

వ్యవసాయాదాయపన్నుపై 40 అంచనాలనుబట్టి పశ్చిమబెంగాలు 35 లక్షలు, బీహారు 30 లక్షలు, ఒరిస్సా 15 లక్షలు, సంపాదనము 1 లక్ష వంతులు అదాయము వచ్చునట్లు కలదు.

చెన్న రాజధానిలో విధింపు విషయమై పలుమార్లు చర్చలు జరిపబడెను. ఈ పన్నువలన సుమారు అదాయము రావచ్చునని చెబుచున్నది. ఈ క్షేమములోని ప్రతిఫలముగ భావించుట లేదు. అయినా రాష్ట్రములో ఈ పన్ను విధింపువిషయమై రాలేదని తెలియు.

కార్యదర్శుల మంత్రి చర్చ

మద్రాసు ప్రభుత్వ ఆర్థికశాఖామంత్రి శ్రీ బెజవాడ రెడ్డిగారు ఇతర రాష్ట్ర ఆహార వ్యవహారములు, ఈ రాష్ట్ర పరిస్థితి రెవిన్యూ ఆర్థిక కార్యదర్శులతో చర్చించిరి.

పారిశ్రామికాభివృద్ధి: హరిజనుల పాత్ర

మదరాసు 4: చేనేతపారిశ్రామిక అభివృద్ధికి ప్రధాన పాత్ర వహించుచు ప్రత్యేక సౌకర్యములు కల్పించవలెనని ఇండియా ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు. ఈ ఆలోచన క్రింద శిక్షణ సౌకర్యము కల్పించుచు, శిక్షణ పొందినవారిని ప్రత్యేకించ ఇనుము, బొగ్గు మొదలు హరిజన సహకార సంఘముల పంపిణీ చేయబడునని ప్రభుత్వశాఖవారు ప్రకటనచేసిరి.

బనగాపల్లి అడవులు

మదరాసు, ఏప్రిల్ 4: బనగానపల్లి సంస్థానము అడవులను బళ్లారి ఫారెస్టు డివిజనులో చేర్చవలెనను సూచనను ప్రభుత్వము అంగీకరించినది.

సంస్థానముల నిర్వహణకు ప్రత్యేక సిబ్బంది కూడా నియమించబడినది.

బనగానపల్లి సంస్థానమునకు 1949 ఏప్రిల్ 1 నుండి యక్సైజు యాక్టు (1884), నావల చట్టము (1859) రెవిన్యూ రికవరీ యాక్టు (1890) మదరాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీస్ యాక్టు (1914) మదరాసు స్థానికసంస్థల చట్టము (1920) కాలకట్టుబడు చట్టము వర్తించునని రాష్ట్రప్రభుత్వ ప్రకటించినది.

జైళ్ల సంస్కరణలు

మదరాసు, ఏప్రిల్ 4: ప్రస్తుతము జైళ్లలోగల ఖైదీలను సవరించి జైళ్లను సాధ్యమైనంత స్వయం సంపూర్ణముగ చేయుటకు పరిశ్రమలను సాధించుట మొదలగు విషయములను పరిశీలించుటకు ఒక అధికార అనధికార సభ్యులతో కూడిన సంఘమును ప్రభుత్వము నియమించునట్లు తెలియుచున్నది.

ఈ కమిటీకి జైళ్ల ఇన్‌స్పెక్టరు జనరలు, పరిశ్రమల డైరెక్టరు, సర్జను జనరలు మొదలగువారు సభ్యులుగ నుండెదరని తెలియుచున్నది. అనధికారుల విషయము యింకా నిర్ణయము కాలేదు.

మదరాసులో శరణార్థులు

మదరాసు, ఏప్రిల్ 4: పాకిస్థాను నుండి వచ్చిన 3,793 శరణార్థులకు మార్చి 26 తో అంతమగు వారమున మదరాసు ప్రభుత్వము వారు ఏర్పాటుచేసిన క్యాంపులలో వసతి కల్పించబడెను. వీరిలో 3,162 మంది ఆవడి క్యాంపు, 315 మంది కీల్పాకు క్యాంపు, 316 మంది పెరంబూరు బర్మాలీయా క్యాంపులలో నున్నారు.

అఖిల భారత రైల్వే గుమాస్తాల సభ

బెజవాడ, ఏప్రిల్ 2: అఖిల భారత రైల్వే గుమాస్తాల మహాసభ యీ నెల 9, 10 తేదీలలో విజయవాడ గాంధీమునిసిపల్ హైస్కూలు భవనంలో జరుగును. సభకు శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావు గారు అధ్యక్షత వహించెదరు. శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రారంభించెదరు.

ప్రత్యేక కర్ణాటక విశ్వవిద్యాలయం

బొంబై అసెంబ్లీలో ప్రధాని బిల్లు ప్రతిపాదన

బొంబై, ఏప్రిల్ 4: బొంబై ప్రధాని బి. జి. ఖేర్‌గారు నేడు రాష్ట్ర శాసన సభలో ప్రత్యేక కర్ణాటక విశ్వవిద్యాలయ స్థాపన బిల్లును ప్రవేశపెట్టారు. కన్నడిగుల చిరకాలవాంఛ దీనిద్వారా నెరవేరగలదని ప్రధాని చెప్పారు.

చవక ఇళ్ళ నిర్మాణము

మంత్రి గురుపాదం ప్రకటన

మదరాసు, ఏప్రిల్ 4: అయినా వరములలో మూడువేల రూపాయలలో ఖర్చుతో ఇంటిని కట్టుటకు పరిశోధన జరుగుచున్నది. ఈ నమూనా ఇల్లు రెండు గదులు, వంటఇల్లు కలిగి స్నానములగది, వాయగానా ఆవరణలో వసతి ఏర్పాటుతో వుంటుంది. ఈ గృహనిర్మాణమునకు సాధ్యమైనంతవరకు సిమెంటు ఇనుము వుపయోగించబడును అని పబ్లిక్ హెల్త్ మంత్రి శ్రీ గురుపాదంగారు ఒక ప్రకటన చేసిరి.

మంత్రిగారి సలహా సంప్రతింపులతో ఇంజనీరు శ్రీ పి. శ్యాం. మణి ఈ గృహములను నిర్మించుచున్నారు.

బర్మానుండి బియ్యము

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: క్రిందటిమాసములో బర్మా ప్రభుత్వము భారత దేశమునకు 72 వేల టన్నుల బియ్యము పంపినదని యింకా పంపనున్నదని ఆహార మంత్రి నేడు పార్లమెంటులో తెలిపెను.

రామాయణ కాలక్షేపములు

చెన్నపట్నం, ఏప్రిల్ 3: రామాయణ రత్నాకర శ్రీ టి. శ్రీనివాసరాఘవాచార్యగారు వై. యం. సి. ఎ. హైస్కూలులో యీనెల 7వ తేదీ శ్రీరామనవమినాటినుండి వాల్మీకిరామాయణాను కాలక్షేపములు 10 రోజులపాటు చేయగలరు. ఈ ప్రసంగములు సా॥ 6-15 మొదలు 8-15గం. వరకు జరుగును. కాలక్షేపముల ప్రారంభోత్సవము ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారుగారు 7వ తేదీన జరిపెదరు.

లారీతగులుటవల్ల మరణం

చెంగల్పట్టు, ఏప్రిల్ 4: కంజీవరం వాస్తవ్యుడు దొరసామి అను 35 యేండ్ల వానికి యీదినం రాయపురంలో సివిల్ సప్లయిస్ శాఖా లారీతగిలితీవ్రగాయములు కలిగెను. అతడు రాయపురం స్టాన్లీ ఆసుపత్రిలో చేర్చిన కొద్దిసేపటికి మరణించెను.

ఉత్తర రేంజి కొత్త అసిస్టెంటు కమిషనరు

చెన్నపట్నం, ఏప్రిల్ 4: రాజమండ్రిలో జిల్లా పోలీసుసూపరింటెండెంటుగా నుండిన శ్రీ యస్. నాగలింగంగారు నేడు చెన్నపట్నం ఉత్తరరేంజి లా అండ్ ఆర్డర్ అసిస్టెంటు కమిషనరు పదవిచార్జి పుచ్చుకొన్నారు.

నగరంలో వానచినుకులు

చెన్నపట్నం, ఏప్రిల్ 4: ఈవాళ ఉదయం నగరంలో కొన్ని ప్రాంతాలందు కొద్దిగా చినుకులు పడినవి.

కార్పొరేషను అసిస్టెంటు రివిన్యూ ఆఫీసరు మరణము

చెన్నపట్నం, ఏప్రిల్ 4: శ్రీ సి. యస్. రంగభాష్యం నాయుడుగారు (54 యేండ్లు) కార్పొరేషను అసిస్టెంటు రివిన్యూ ఆఫీసరు నిన్నరాత్రి త్యాగరాయ నగరులో మరణించిరి. రాసుపుపేటలో ఆఖరుకు ఆయన ఉద్యోగంనుండి విరమించవలసియుండెను. ఆయన స్మారకముగా కార్పొరేషను రివిన్యూశాఖ మధ్యాహ్నానికి మూయబడెను.

సహాయనిధి నాటకాల నిషేధం

'మద్రాసు సేరేటేరియట్ పార్టీ' వారు సహాయ నిధులకని నాటకాలు వేయరాదని మద్రాసు ప్రధాని నిషేధించిరి. దానికి కారణము ఈ నాటక ప్రదర్శనముల సందర్భమున స్థానికోద్యోగులు టిక్కెట్లు కొనిపించుటలో వత్తిడి చేసినారని ఆక్షేపణలు వచ్చుటవలననని తెలియుచున్నది.

ఉద్యోగవార్తలు

మదరాసు, ఏప్రిల్ 4: శ్రీ పి. ఎ. రెడ్డి రెలవు అనంతరము డిప్యూటీ ఇండస్ట్రీసు ఆఫీసరుగ మద్రాసులో, శ్రీ ఆర్. భరత్ స్థానే నియమించబడిరి.

శ్రీ ఆర్. ... ప్రభుత్వ ... ఆఫీసరుగ నియమించబడిరి.

చాదాపు రెండు దశాబ్దాల అనంతరం చైనాకు శాంతి

అధ్యక్షుని కార్యాలయ అధికారప్రకటన

పీపింగ్ సందిసంప్రతింపుల ఫలితంగా తక్షణ యుద్ధవిరమణకు ఉభయవర్గాల అంగీకారం

నాన్‌కింగ్, ఏప్రిల్ 4: చైనా కమ్యూనిస్టులు తమ సైన్యములకు రేపు యుద్ధవిరమణ ఉత్తర్వును జారీచేయుటకు అంగీకరించిరని చైనా అధ్యక్షుని కార్యాలయంలో నేడు అధికారికముగా ప్రకటింపబడెను.

1931 సంవత్సరం నుంచి చైనా యుద్ధరంగంగానే ఉంటూవచ్చినది. చాదాపు రెండు దశాబ్దాల అనంతరం సంక్షుభిత చైనాకు నేడు శాంతి లభిస్తున్నది.

జనరల్ చాంగ్ చిచుంగ్ నాయకత్వమున 6 గురు సభ్యులతో కూడిన ప్రభుత్వ రాయబారవర్గం ఒకటి నాంకింగ్ నుంచి పీపింగ్‌కు వచ్చి కమ్యూనిస్టులతో ...

సం॥ రా॥ మంలలో బ్రహ్మాండమైన స్కీము

2 లక్షల ఎకరములను సాగులోనికి తెచ్చు కృషి

లక్నో, ఏప్రిల్ 4 సం॥ రా॥ ములలో ఘూమిరి సాగుక్రిందికి తీసికొనివచ్చుటకు 15 మాసముల క్రిందట ఒక బ్రహ్మాండమైన ప్రాజెక్టు ప్రారంభించియున్నారు. ఈ ప్రాజెక్టు క్రింద 2 లక్షల ఎకరముల బంజరుభూమి సుక్షేత్రముగా మారును.

కేంద్ర ప్రభుత్వమువారి ఆర్థిక, సాంకేతిక సహాయముతో సం॥ రా॥ ప్రభుత్వమువారు ఈ ప్రాజెక్టు ప్రారంభించియున్నారు. ఈ సంవత్సరాంతమునాటికి 60 వేల ఎకరములను సాగులోనికి తెచ్చెదరు. క్రమేపి 6 లక్షల ఎకరములను సాగులోనికి తెచ్చెదరు. ఈ భూమి గంగానదీ ప్రాంతప్రదేశమున ...

బొంబాయి రాష్ట్రంలో బంజరు సాగు

బొంబాయి రాష్ట్రంలో 11 లక్షల ఎకరముల బంజరును సాగులోనికి తెచ్చుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి ...

గుంటూరు న్యాయవాది సంఘ వార్షికోత్సవం

గుంటూరు, ఏప్రిల్ 3 ...

చేతివృత్తుల సంఘసమితి

ఏపుపరంలో అంటు వ్యాధులు

రాత్రిపూట విమాన యానం

ఓవర్సీస్ ఎయిర్‌లైన్సుకు త్వరలో లైసెన్సు

నాగపూర్, ఏప్రిల్ 4: రాత్రిపూట విమానములను ప్రయాణీకుల సేవ చేయుటకు ఈ కార్యక్రమము ప్రారంభము కానున్నది. ...

బొంబాయి-సింగపూరు విమాన సర్వీసు

నాగపూర్, ఏప్రిల్ 4: ఇండియన్ ఓవర్సీస్ ఎయిర్‌లైన్సు ...

విమానతపాలా రవాణా చార్జీలపై విచారణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: విమాన తపాలా రవాణా ... శాఖ ఒక ప్రత్యేక విచారణసమితిని నియమిస్తున్నది. ప్రస్తుతం విమానసంస్థలు పొందుచున్న దానికన్నా ఎనిమిదణాలను తీసుకుంటున్నాయి. రవాణా జరగవలసి యున్న మొంగైనా చార్జీ ఇంతే. ఇకముందు చార్జీలు దూరానికి సంబంధించి ఏర్పరచబడతాయి. దీనివల్ల ప్రభుత్వానికి నాలాభం కలుగుతుందని తెలుస్తున్నది.

ఉత్తరచైనాలో క్షామం

ఢిల్లీకి పండిట్ నెహ్రూ పునరాగమనం

శారదా చట్ట సవరణకు పార్లమెంటు ఆమోదం

వధువు యుక్తవయస్సు 15 ఏళ్లు: ఉల్లంఘించినవారికి తప్పనిసరిగా ఖైదుశిక్ష

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: నేడు ఇండియా పార్లమెంటులో అనధికార సభ్యులు ప్రతిపాదించిన చట్టములు మూడు ఆమోదింపబడెను:

శారదా ఆక్టు సవరణ చట్టము సభవారిచే ఆమోదింపబడెను. ఈ సవరణ చట్టము ప్రకారము బాలికల వివాహార్హ వయస్సు 14 సం॥ల నుంచి 15 సం॥ల వరకు పెంచబడినది. బాలురకు మాత్రము ఇదివరకు చట్టములో ఉన్న ప్రకారముగానే వివాహార్హ వయస్సు 18 సం॥లుగానే ఉంచబడెను. ఈ బాల్యవివాహ నిషేధ చట్టములోని నిబంధనలను ఉల్లంఘించిన వారికి ఖైదుశిక్షను తప్పక విధించవలెనని కూడా యీ సవరణ చట్టంలో నిబంధింపబడినది.

బాల్యవివాహ నిషేధముపై పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవా ప్రతిపాదించిన యీ సవరణబిల్లులను సెలక్టుకమిటీవారు పరిశీలించి సమర్పించిన నివేదికపై భారత శాసనసభ నేడు చర్చించెను.

...

పండిట్ భార్గవా అభిప్రాయము తెలుపుచు, "బిల్లును ప్రచారము చేయించి, సెలక్టుకమిటీకి నివేదించి, ప్రజాభిప్రాయము అనుకూలముగా నున్నదని తెలిసికొని, — ఇంతిచేసినతరువాత ప్రభుత్వము బిల్లుకు వ్యతిరేకించుచున్న దేమి?" అని అడిగెను.

చివరకు బిల్లుపై కొన్ని ప్రధానమైన సవరణలు చేయబడి సభవారిచే ఆమోదింపబడెను. శారదా చట్టము నందలి ఆడపిల్లల వివాహయుక్త వయస్సు (14 సం॥) 15 కు బదులు 16 కు మార్చేసి పెంచుటకు, మగపిల్లల యుక్త వయస్సును 18 సం॥ గనే యుంచుటకు, కేసులను విచారించే అధికారము పోలీసు అధికారుల చేతులకివ్వకుండుటకు సవరణ చేర్చబడినపిదప బిల్లును శాసనసభ వారామోదించిరి.

హిందూ, సిక్కు, జైన అంతర్వివాహాల బిల్లు

హిందువులు, సిక్కులు, జైనులు, వారియందలి విభిన్న శాఖలవారు, కులములవారు ఒకరితోనొకరు వివాహ సంబంధముల నేర్పరచుకొనుటకు చట్టసమ్మతము గా చేయుటకై పండిట్ భార్గవా ప్రతిపాదించిన బిల్లు మరొకదానినికూడ శాసనసభ సవరణలు లేకుండా నే అంగీకరించెను. (ప్రభుత్వముతరఫున ఈ బిల్లును ఎస్.వి. గాడ్గిల్ సమర్థించెను.)

మూడవ బిల్లు

1898 నాటి ఇండియన్ పీనల్‌కోడ్‌ను, క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌ను సవరించుచు పండిట్ భార్గవా ప్రతిపాదించిన మూడో బిల్లునుకూడ సభవారు ఆమోదించిరి. ఈ బిల్లుకు ప్రభుత్వపు ఆక్షేపణ ఏమీలేదని ఉపప్రధాని సర్దార్ పటేల్ తెలిపెను.

...

పాకిస్తాను ప్రతినిధివర్గంలో కాలత్ నవాబుకు స్థానం

కరాచీ, ఏప్రిల్ 5: ... పాకిస్తాను ప్రతినిధివర్గములో కాలత్ నవాబు సభ్యుడుగా నియమింపబడినట్లు పాకిస్తాను ప్రభుత్వము ప్రకటించినది. గత సోమవారం ... గజ్జాభానుతో ఢిల్లీకి.

సరిహద్దు సంఘటనలను సర్దుబాటు చేయడానికి ప్రత్యేక సంస్థ

అంతరధినివేశసభ నిర్ణయం: అనేక ముఖ్య విషయాలపై అంగీకారం కుదిరినట్లు ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: ఇక్కడ మూడు రోజులుగా జరుగుచున్న అంతరధినివేశ సమావేశం నేటితో పరిసమాప్తమైనది; సమావేశములో చర్చకు వచ్చిన అంశములలో చాలా వాటిమీద అంగీకారం కుదిరింది, అని భారత ప్రభుత్వ విదేశాంగ శాఖ నేడొక ప్రకటన కావించెను. అంగీకారం కుదిరిన అంశములలో ప్రధానమైనవి కొన్ని ఈ క్రింద చేర్చబడినవి:— పెన్షన్లు, నగదు సర్టిఫికేట్లు సులభంగా మంజూరు చేయడం.

ఒక అధినివేశమునుంచి ఇంకొక అధినివేశమునకు ...

ఒకసారి న్యూఢిల్లీలో జరిగిన తరువాత కరాచీలో జరుగవలెననీ, ఉభయ ప్రభుత్వ ప్రతినిధులు ఒప్పందం చేసుకొన్నట్లు తెలిసినది.

పాకిస్తానుకు 4 లక్షల బేళ్ల బట్టలు, నూలు అమ్మకం

అంతరధినివేశ వాణిజ్య ఒడంబడిక వివరములు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4: అంతరధినివేశ ...

ప్రభుత్వాభిప్రాయం

వివాహ యుక్తవయస్సును ఆడవారికి గాని, మగవారికి గాని పెంచుటకు భారత ప్రభుత్వము అంగీకరించలేదనీ ...

నోటీసు

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

షేరు హోల్డర్లకు నోటీసు

దిగువ విషయములను చర్చింప టకుగాను మద్రాసు, జార్జిటవున్ ... ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ రిజిస్టర్డు ఆఫీసునందు, 1949 సం॥ రం ఏప్రెల్ 30 వ తేదీ శనివారం సాయంత్రం గం. 4-15 లకు, బ్యాంకు తొలూపు ... సాధారణ సర్వసభ్య సమావేశము జరుగునని యిందుమూలముగా తెలియపరచనైనది.

సమావేశ కార్యక్రమము

1. 1948 సం॥ కాలూకు బాధకప్పమువు కాతా యును, 31-12-48 తేదీనాటికి ... బ్యాంకు ... షీటున్నూ, డైరెక్టర్ల నివేదియున్ను చదువుకొని, పరిశీలించి, ఆమోదించుట

2. ... బ్యాంకు ఆర్టికిల్సు ... సులోని 98, 99 ఆర్టికిల్సుక్రింద ... (1) శ్రీ ... (2) శ్రీ ... గోకులదాస్, (3) శ్రీ ... చిదంబరం చెట్టియారు, (4) శ్రీ ...

...

(బోర్డువారి అనుమతిని)

మద్రాసు } ఎస్. ... అయ్యర్
తా॥ 1-1-49 } కార్యదర్శి

Edited, Printed & Published by ... Prasad at the Andhra Patrika ... Thambu Chetty St. Madras.

హైద్రాబాద్ సంస్థానంలోని కొన్ని జిల్లాలలో శిస్తు రెమిషన్

హైదరాబాద్, ఏప్రిల్ 4: పోలీసు చర్యకు పూర్వంగాని అనంతరంగాని ... శిస్తు ... చేయాలంటూ హైదరాబాద్ ప్రభుత్వం నిశ్చయించింది. ... శిస్తు లక్ష్యంపల్లి, వరంగల్ ... జిల్లాల రైతులు కొంత లాభం పొందగలుగుతారు.

హైదరాబాదు లేఖ

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యావిధానము

ఉన్నతపాఠశాలల్లో ప్రాంతీయభాషలో ప్రస్తుతం విద్యాబోధన జరుగదా?

[మా ప్రత్యేక విలేఖరి]

హైదరాబాదు, ఏప్రిల్ 3: ...

రోవెన్ హత్యకేసు

గులాం మొహిద్దీన్ సాక్ష్యం

హైదరాబాదు, ఏప్రిల్ 4: రోవెన్ హత్యకు మద్దతిచ్చారనే నేరం పైన, ప్రెసిడియల్ సయ్యద్ ... విచారిస్తున్న మిలిటరీ న్యాయస్థానంలో, యివాళ గులాం మొహిద్దీన్, ... అంకలసారి సూగారు సాక్ష్య మిచ్చారు. కేసు విచారణ వాయిదా పడినది.

... ముఖ్య సాక్షి గులాం మహమ్మద్ సాక్ష్య మిస్తూ, ... 16-వ తేదీని రోవెన్ ... ఆతని శవమును ఒక సంచిలో ... అయితే శవమునుపైకి కన్పించకుండా ఏమీ కప్పలేదని, సంచిచుట్టూ చిన్న చిన్న తాడులు మాత్రం ఉన్నవని, రోవెన్ రికార్డు పెట్టె గూడా సంచిలో ... అతని గడియారం ... తనకు తెలియదని చెప్పాడు.

బెంగుళూరులో భారత ప్రభుత్వ సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటు చీఫ్ ఇన్‌స్పెక్టర్ అంకలసారి యూ సాక్ష్యమిస్తూ రోవెన్‌ను 1933 నుంచి తాను ఎరుగుదునని, 1933లో రోవెన్ కరాచీలో ఇంపీరియల్ ఎయిర్‌వేస్ గ్రౌండ్ ఇంజనీరుగా పనిచేసేవాడని, అక్కడ తామిద్దరు ఆరువారాలపాటు కలసి వున్నామనీ, అటుతరువాత 1940 నుంచీ 42 వరకూ కలకత్తాలో ... బెంగాల్ ఫ్లయింగ్ క్లబ్బులో తామిద్దరు కలసి పనిచేస్తుండేవాళ్ళమని చెప్పాడు. రోవెన్ దస్తూరి తాను ఎరుగుదునని, అప్పుడప్పుడు ఏదైనా పంపమని అడుగుతూ, రోవెన్ చీట్లు వ్రాసి పంపుతుండేవాడని అంకలసారియూ తెలియజేశాడు. ఈ సందర్భంలో రోవెన్ డైరీని చూపించగా, అంకలసారియూ గుర్తుపట్టి తనకు తోచినంత వరకూ, యిది రోవెన్ డైరీయేనని చెప్పాడు. కోర్టు యివ్వాళకు వాయిదా పడింది.

గోధుమలు రేషన్ ఆహారం

హైదరాబాద్, ఏప్రిల్ 4: హైదరాబాద్ సంస్థానంలో గోధుమలు, రేషన్ ఆహారధాన్యంగా ప్రభుత్వం నేడు ప్రకటించినది.

సాముదాయిక జరిమానాల వాపస్

హైదరాబాద్, ఏప్రిల్ 4: ...